జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com

www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక



చదవండి.. చదివించండి..


జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com




# కొండలు.. మాయం!



* వీరరామచంద్రపురంలో కంకర కొండనే తవ్వేస్తున్న కింకరులు
* రాత్రిపూట వాహనాల్లో తరలింపు
* రెచ్చిపోతున్న కంకర మాఫియా
* అధికార పార్టీ నేతల అండదండలు
* అధికారులు పట్టుకుంటే నేతలతో ఫోన్లు
* కొందరు అధికారులకు మామూళ్లు

**శ్రీకాకుళం/పలాస, డిసెంబర్ 20 (వార్త):** పలాస నియోజకవర్గంలో కంకర కొండలు కరిగిపోతున్నాయి. కొందరు కంకరను రాత్రివేళల్లో యంత్రాలతో తవ్వేసి లారీలు, ట్రాక్టర్లతో తరలిస్తూ కాసులు చేసుకుంటున్నారు. మామూళ్ల మత్తులో ఉన్న కొందరు మైన్స్, రెవెన్యూ, పోలీసు అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఈ కంకర కొండలు తవ్వకాలు వెనుక అధికార పార్టీ నేతలు ఉండడంతో అధికారులు సైతం చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఒకవేళ అధికారులు ఎవరైనా ఈ తవ్వకాలను అడ్డుకోవాలని చూస్తే అధికార పార్టీ నేతలతో ఫోన్లు చేయిస్తుండడంతో వారు కూడా మనకెందుకులే ఈ గొడవ అని సైలెంట్ అవుతున్నారు. పలాస మండలంలోని వీర రామచంద్రపురంలోని పచ్చని కొండలు నేడు కనుమరుగవుతున్నాయి. రాత్రి వేళల్లో కొండల్లో కొందరు తవ్వకాలు జరిపి కంకరను వేకువ జాము వరకు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలోని పలు ప్రాంతాల్లో డంపింగ్ చేస్తున్నారు. వాటిని ఉదయం వాహనాల్లో తరలిస్తూ లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా తవ్వేస్తున్నారు. పలాసలోని శ్రీనివాస నగర్ సుజల మంచినీటి ట్యాంక్ పక్కన, మోరు వెనుక భాగంలో రాత్రిపూట పెద్ద ఎత్తున కంకరను డంపింగ్ చేస్తున్నారు. వీటిని కాశీబుగ్గలోని పలు అపార్ట్మెంట్లకు, పునాదులకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు తరలించి కాసులు దండుకుంటున్నారు. ఇదిలానే ఉంటే నియోజకవర్గంలో కొండలు కనుమరుగయ్యే దుస్థితి ఉంది.





# మద్యం మత్తులో.. వీరంగం



* మద్యం దుకాణాల వద్ద నిత్యం కొట్లాటలు
* తాగిన మైకంలో కొందరు అసభ్య ప్రవర్తన
* ఇబ్బందులు పడుతున్న వాహనచోదకులు, స్థానికులు
* అరసవల్లి జంక్షన్ వద్ద మద్యం మత్తులో ఇరువర్గాల కొట్లాట
* పలువురికి గాయాలు

**శ్రీకాకుళం క్రైం, డిసెంబర్ 20 (వార్త):** నగరంలోని పలు మద్యం దుకాణాల వద్ద నిత్యం గొడవలు జరుగుతున్నాయి. మద్యం మత్తులో కొందరు వీరంగం సృష్టిస్తుండగా, మరికొందరు స్థానికులు, వాహనచోదకులు, పాదచారులపై అసభ్యకరంగా వ్యవహరిస్తున్నారు. దీంతో రాత్రయితే చాలు మద్యం దుకాణాలు ఉన్న ప్రాంతాల వైపు వెళ్లేందుకు స్థానికులు ముఖ్యంగా మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు మందుబాబులైతే ఏకంగా మద్యం షాపుల వద్ద రోడ్డుపైనే ఉంటూ వచ్చిపోయే వాహనాలకు అడ్డంగా నిలబడుతున్నారు. ఇటీవల పోలీసులు విస్తృతంగా డ్రంకైన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి మందుబాబులకు బుద్ధి చెబుతునే ఉన్నారు. అయినప్పటికీ కొందరిలో ఇంకా మార్పు రావడం లేదు. శనివారం రాత్రి అరసవల్లి జంక్షన్ వద్ద ఉన్న ఓ మద్యం దుకాణం వద్ద ఇరువర్గాలు తాకిన మైకంలో కొట్టుకున్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం కిష్టప్ప పేటకు చెందిన కొర్ని రాజు. వాంబే కాలనీకి చెందిన తరుణ్ మధ్య ఆర్థికపరమైన లావాదేవీలు ఉన్నాయి. రాజుకు కొంత మొత్తం తరుణ్ ఇవ్వాల్సివుంది. ఈవిషయమై రాజు డబ్బులు అడిగాడు. తాను అరసవల్లి జంక్షన్ వద్ద మద్యం షాపులో ఉన్నానని చెప్పడంతో అప్పారావు, చిన్నాలతో కలిసి రాజు అక్కడకు వెళ్లి డబ్బులు విషయమై తరుణ్‌కు అడిగాడు. ఈవిషయంలో వారి మధ్య గొడవ జరిగి చివరకు కొట్టుకునే వరకు వచ్చింది. ఇరు వర్గాలకు చెందిన నలుగురికి గాయాలయ్యాయి. శ్రీకాకుళం వన్‌టౌన్ ఎస్ఐ హరికృష్ణకు స్థానికులు ఫిర్యాదు చేయడంతో ఆయన సిబ్బందితో వచ్చి ఇరువర్గాలను అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఇలాంటి ఘటనలు మద్యం షాపుల వద్ద నిత్యం చోటుచేసుకుంటున్నాయి.




జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## గూడెం ఉన్నత పాఠశాలలో 'ముస్తాబు'



**ఆమదాలవలస, డిసెంబర్20(వార్త):** గూడెం ఉన్నత పాఠశాలలో శనివారం ముస్తాబు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో వి.ప్రకాశరావు పాల్గొని విద్యార్థులకు ముస్తాబు కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ సూర్యనారాయణ, సచివాలయ సెక్రటరీ శ్రీనివాసరావు, సర్పంచ్ మట్ట రాజు, ఎంపీటీసీ అప్పలరాజు, హెచ్ఎం యర్నాగుల హరిబాబు, ఇన్‌చార్జ్ హెచ్ఎం గుంట లక్ష్మణరావు, ప్రజాప్రతినిధులు నలమహారాజు, ఉపాధ్యాయులు, వైద్య, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



# థాంక్యూ.. ఎమ్మెల్యే సార్




* అక్కివరం, తోటాడ పంచాయతీల్లో 3.90కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన * అక్కివరంలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర ర్యాలీ * అంగన్వాడీలకు 5జీ సెల్‌ఫోన్లు పంపిణీ * హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ ప్రారంభం * స్వామిత్వపై ప్రజలకు అవగాహన * నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం * ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను కట్టండి * రాష్ట్ర పీయూసీ చైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్

**శ్రీకాకుళం, డిసెంబర్ 20 (వార్త):** ఆమదాలవలస మండలంలోని తోటాడ, అక్కివరం పంచాయతీల్లో 3 కోట్ల 90 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ శనివారం శంకుస్థాపన చేశారు. కొత్త రోడ్డు ఆర్మీ క్యాంటీన్ వెనుక ఉన్న వేంకటేశ్వర కాలనీలో రూ.2.68కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తోటాడ పంచాయతీ పరిధిలో కోటి 18లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, కాలువల పనులకు సంబంధించి భూమి పూజ చేశారు. అనంతరం అక్కివరం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచేందుకు ఉపాధి నిధులు మంజూరు చేశామన్నారు. ప్రభుత్వం కేటాయించిన నిధులను పూర్తిగా వినియోగించి నాణ్యమైన పనులు చేయాలన్నారు. తోటాడ, అక్కివరం పంచాయతీల అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువస్తామని తెలిపారు. ప్రతిఒక్కరూ హౌస్ ట్యాక్స్ కట్టి పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. అనంతరం అక్కివరంలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర ర్యాలీ నిర్వహించారు. అలాగే అంగన్వాడీ కార్యకర్తలకు సెల్‌ఫోన్లు పంపిణీ చేశారు. అలాగే అక్కివరం పంచాయతీ పరిధిలో నేషనల్ హెల్త్ మిషన్ గ్రాంట్ రూ.10 లక్షలతో నిర్మించిన హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. స్వామిత్వపై పంచాయతీ కార్యదర్శి హిమబింధు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, అక్కివరం సర్పంచ్ ప్రతినిధి నీలారావు, తోటాడ సర్పంచ్ శ్రీనివాసరావు, ఢిల్లేశ్వర రావు, నూకరాజు, బాలకృష్ణ, సీతారాం, తాండ్ర హరి, రుషి, మూల రాము, అన్నెపు భాస్కరరావు, అక్కివరం పంచాయతీ కార్యదర్శి హిమబింధు, తోటాడ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, సర్వేయర్ హిమబింధు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ మౌనిక, వీఆర్వో వెంకి, సిబ్బంది పాల్గొన్నారు.





















# డ్రగ్స్ రహిత ఏపీ లక్ష్యం కావాలి

* యువత మత్తుకు లోనై జీవితం నాశనం చేసుకోవద్దు * రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు
* 'అభ్యుదయం' సైకిల్ యాత్రకు విశేష స్పందన

**కోటబొమ్మాళి, డిసెంబర్20(వార్త):** ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్తులో డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చాలని.. పోలీసులు వస్తారని, ప్రజాప్రతినిధులు చూసుకుంటారని ఎదురుచూడకుండా.. విద్యార్థులే దీనిని బాధ్యతగా తీసుకుని అరికట్టేందుకు ముందుకు రావాలని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. కోటబొమ్మాళి కొత్తమ్మ తల్లి దేవస్థానం వద్ద మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కోసం చేపట్టిన 'అభ్యుదయం' సైకిల్ యాత్రను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. సమాజ హితం కోసం తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ, గత వెయ్యి కిలోమీటర్లుగా ఈ చైతన్య యాత్రను కొనసాగిస్తున్న 25 మంది పోలీసుల కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పాయకరావుపేటలో మొదలైన ఈ




యాత్ర ఇచ్ఛాపురంలో ముగుస్తుందన్నారు. అనంతరం 'డ్రగ్స్ వద్దు - భవిష్యత్తు ముద్దు' అనే నినాదాలతో కూడిన గోడపత్రికలను మంత్రి ఆవిష్కరించారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం అందరం కలిసి నడుం బిగిస్తామంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం యువతతో కలిసి ఆయన స్వయంగా సైకిల్ తొక్కి యాత్రను ఉత్సాహపరిచారు. డ్రగ్స్ వల్ల కలిగే కష్టాలు, నష్టాల గురించి ప్రతి ఒక్కరూ చర్చించుకోవాలని, అప్పుడే వీటిని అరికట్టడం సాధ్యమవుతుందని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ, మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసు యంత్రాంగం నిరంతరం శ్రమిస్తోందని, యువత ఈ వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి,






కింజరాపు హరిప్రసాద్, బోయన రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### జనవరి 3 వరకూ
## అభ్యుదయం సైకిల్ యాత్ర

**శ్రీకాకుళం, డిసెంబర్20(వార్త):** అభ్యుదయం సైకిల్ యాత్రకు శ్రీకాకుళం జిల్లా ప్రజల్లో విశేష స్పందన లభిస్తున్న నేపథ్యంలో వచ్చే ఏడాది జనవరి 3 వరకూ కొనసాగుతుందని ఎస్పీ కేవీ మహేశ్వరారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా నియంత్రించడం, మత్తు పదార్థాల దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, చైతన్యం కల్పించడమే లక్ష్యంగా ఈ సైకిల్ యాత్ర ముందుకుసాగుతుందన్నారు. మొదట ఈనెల 29న ఇచ్ఛాపురంలో ముగియాల్సిన యాత్రను పొడిగించామన్నారు. విద్యార్థులు, యువత, మహిళలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలియజేస్తున్నారని తెలిపారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటూనే, ఇటువంటి అవగాహన కార్యక్రమాల ద్వారా సమాజంలో మార్పు తీసుకు రావడానికి పోలీసు శాఖ కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలంతా భాగస్వా ములు కావాలన్నారు.




## గంజాయితో అరెస్ట్

**శ్రీకాకుళం క్రైం, డిసెంబర్ 20 (వార్త):** ఆమదాలవలస పట్టణంలోని రైల్వే స్టేషన్ పార్కింగ్ ప్రాంతంలో గంజాయితో ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. శనివారం ఒడిశా రాష్ట్రం రాయగడ జిల్లా జిగిడిపదర్ గ్రామానికి చెందిన మార్క్ సబర్ అనే వ్యక్తి గజపతి జిల్లా ప్రాంతం నుంచి చెన్నైకి గంజాయిని తరలించేందుకు ఆమదాలవలస రైల్వేస్టేషన్‌కు చేరుకున్నాడు. అనుమానాస్పదంగా తిరుగుతున్న ఈ వ్యక్తిని పోలీసులు తనిఖీ చేయగా 6.900 కేజీల గంజాయి పట్టుబడింది. అతడిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశామని ఎస్ఐ ఎస్.బాలరాజు తెలిపారు.

## పశువుల అక్రమ రవాణా

**జలుమూరు/పోలాకి, డిసెంబర్ 20 (వార్త):** జిల్లాలో పశువులు అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. పోలాకి నుంచి నరసన్నపేట వైపు శుక్రవారం సాయంత్రం ఆరు లారీల్లో సుమారు 150 పశువులను కొందరు తరలించారు. సంతల్లో కొనుగోలు చేసిన పశువులను గుట్టుచప్పుడు కాకుండా కబేళాలకు వాహనాల్లో తీసుకుపోతున్నారు. కొందరు ఈ వాహన డ్రైవర్లను ప్రశ్నించగా గోశాలకు తరలిస్తున్నామని చెప్పారు. అయితే ఈ గోవులు నిజంగానే గోశాలకే వెళ్లాయా? లేక కబేళాలకేనా? అన్న అనుమానాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. అయితే ఇటీవలి కాలంలో పోలీసుల నిఘా సడలిందా? అధికారుల పర్యవేక్షణ లోపించిందా? అనే ప్రశ్నలు ప్రజల్లో రేకెత్తుతున్నాయి. పశువుల రవాణాపై నిఘా పెట్టి పశువుల రవాణా అరికట్టాలని గోరక్షణ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



## నేడే పల్స్‌పోలియో

### - 4230 మంది చిన్నారులకు చుక్కలు వేయనున్న

**సంతబొమ్మాళి, డిసెంబర్ 20(వార్త):** సంతబొమ్మాళి మండలంలో ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాలలోపు 4230 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. సంతబొమ్మాళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ నందిని ఆధ్వర్యంలో 805, బోరుభద్ర వైద్యాధికారి డాక్టర్ చిరంజీవి నాయుడు ఆధ్వర్యంలో 1023, దండుగోపాలపురం వైద్యాధికారి డాక్టర్ ఎం విశ్వనాథ్ గంగాధర్ ఆధ్వర్యంలో 897, నౌపడ పిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ పరిమళ ఆధ్వర్యంలో 1505 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాల వలన మనదేశంలో పూర్తిగా పోలియో నిర్మూలన అయినప్పటికీ పక్కన ఉన్న దేశాలలో పోలియో కేసులు ఇప్పటికీ నమోదు కావడంతో ముందు జాగ్రత్తగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోలియో వ్యాక్సినేషన్ ప్రక్రియ నిర్వహిస్తున్నారని తెలిపారు. అందుకు ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేయించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారులు కోరుతున్నారు. దీనిపై ఆయా పిహెచ్సి పరిధిలో గల గ్రామాలలో అవగాహన ర్యాలీలు నిర్వహించడం వైద్య సిబ్బంది ఆశలకు పోలియో చుక్కలు వేసే ప్రక్రియపై అవగాహన కల్పించే కార్యక్రమాలు ముందుగానే నిర్వహించారు.



## పలాస జిల్లాను తక్షణమే ఏర్పాటు చేయాలి



**పలాస, డిసెంబరు 20 (వార్త):** పలాస జిల్లాను తక్షణమే ఏర్పాటు చేయాలని జిల్లా సాధన కమిటీ కన్వీనర్ దువ్వాడ శ్రీధర్ (బాబా) డిమాండ్ చేశారు. శనివారం కార్మికులతో సమావేశమై జిల్లా వస్తే ఇటువంటి ప్రయోజనాలు జరుగుతాయో వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో పాత 12 జిల్లాలను 28–29 జిల్లాలుగా మార్చిన ప్రభుత్వం శ్రీకాకుళం జిల్లాను మాత్రం ఒక్కటిగానే ఉంచడం తీవ్ర అన్యాయమని, పాత 12 జిల్లాలు 28 కావడం వల్ల ఆ జిల్లాలకు కేంద్ర అభివృద్ధి నిధుల్లో రెండు వాటాలు వస్తాయని, శ్రీకాకుళం జిల్లాకు మాత్రం ఒక్క వాటా మాత్రమే లభిస్తుందని, ఇది 29:1 లాంటి అన్యాయ పంపకమని, ఇదేనా న్యాయం? ఇదేనా సమాన అభివృద్ధి? పలాస కేంద్రంగా జిల్లా ప్రకటించి, తరువాత ఆపేయడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసిన చర్యనని, రెండు జిల్లాలు అయితే రెండు అన్నదమ్ముల్లా అభివృద్ధి చెందుతుందని, శ్రీకాకుళం-పలాస ఇద్దరూ అన్నదమ్ముల్లా కలిసి ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని చెప్పారు. కేంద్ర నిధులు సమానంగా వస్తాయని, పరిపాలన ప్రజలకు దగ్గరగా ఉంటుందని, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని, పరిశ్రమలు, పోర్ట్ ఆధారిత అభివృద్ధి వేగవంతమవుతుందని, ముఖ్యంగా పలాస కార్మికులకు స్థిరమైన ఉపాధి, గౌరవం, భద్రత లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పలు కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్‌ను పరిశీలించిన విద్యార్థులు




**రాజాం, డిసెంబరు 20 (వార్త):** రాజాం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ ఎలక్ట్రికల్ (ఒకేషనల్) విభాగం విద్యార్థులు శనివారం కంచరాంలోని గోపాలపురం వద్ద గల 33 కేవీ సబ్ స్టేషన్‌ను క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా సందర్శించారు. విద్యుత్ పరికరాల వినియోగం, సరఫరా తదితర అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దూసి రామారావు, అధ్యాపక సిబ్బంది బి.రాజేశ్వరరావు, కృష్ణంరాజు, వంశీమోహన్, మధు తదితరులు పాల్గొన్నారు.

## భవిత విద్యార్థులకు సామగ్రి పంపిణీ



**మెళియాపుట్టి, డిసెంబరు 20(వార్త):** మెళియాపుట్టిలో గల జిల్లా పరిషత్ మండల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉన్న భవిత విద్యార్థులకు బకెటు, జగ్గు, టవల్, అద్దం, దువ్వెన, పౌడర్, మెయిల్, కట్టర్, హ్యాండ్ వాష్, సబ్బులు తదితర వాటిని పంపిణీ చేసినట్లు పాతపట్నం ఎఎంసి పూర్వపు ఉపాధ్యక్షులు అనుపాన రాజశేఖర్ రెడ్డి తెలిపారు. పాఠశాలలో పిల్లలకు పరిశుభ్రత అలవాట్లను నేర్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముస్తాబు అనే కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు మండల కేంద్రంలోని పాఠశాలలలోనున్న భవిత (వికలాంగుల) విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డి మహాలక్ష్మి, గేదెల గోవిందరావులతో కలిసి విద్యార్థులకు పై సామాగ్రిని అందజేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్లు బూరగాన చిన్నబాబు, మల్లిపెద్ది శ్రావ్య, వైస్ చైర్మన్లు అలచంద్ర స్వప్న, కోట నూకరాజు, గాలి రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## వజ్జను కలిసిన ధర్మారావు



**పలాస, డిసెంబరు 20(వార్త):** బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడుగా నియుతులైన లక్కోజ్ ధర్మారావు శనివారం రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావుని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ధర్మారావుకి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో పేరాడ యోగి, వమరవెల్లి శ్రీనివాసరావు, బూర్జిపేట హరికృష్ణ, తర్లాన అన్నారావ్, సకాలబత్తుల షణ్ముఖ రావు, పివి శ్రీనివాస్ (క్యాజు అసోసియేషన్) ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన అర్చన

**నరసన్నపేట, డిసెంబరు 20(వార్త):** నరసన్నపేట నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన శనివారం నియోజకవర్గ పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా జలుమూరు మండలం యలమంచిలి గ్రామంలో ఇటీవల కాలంలో మృతి చెందిన బొమ్మాళి ఎండువాడు కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మల్లపేట గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన గుండ కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు మనోధైర్యం కల్పిస్తూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బగ్గు గోవిందరావు, వెలమల రాజేంద్ర నాయుడు, మిరియాపల్లి వెంకటప్పల నాయుడు, బైరి భాస్కరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మృతుల కుటుంబాలకు పార్టీ తరఫున సహకారం అందించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.



# రూ.5కోట్లతో దామోదర రిజర్వాయర్ ఆధునికీకరణ

### -దామోదర్ సాగర్ జలాశయాన్ని పరిశీలించిన చీఫ్ ఇంజనీర్

### -త్వరలోనే పూర్తిస్థాయి పనులు జరిపేందుకు చర్యలు



**మందస, డిసెంబరు 20(వార్త):** దామోదరసాగరం రిజర్వాయర్‌కు ఎట్టకేలకు మోక్షం లభించిందింది. పేరుకే జలాశయంగా పిలవబడుతున్నప్పటికీ, కేవలం ఓ పెద్ద చెరువుగా నీరు అందిస్తోంది. కుడి కాలువ పనులు, శిథిలావస్థకు చేరుకున్న కాలవలు, ఆక్రమణలు తదితర సమస్యలతో రైతులు ఇబ్బందులకు గురయ్యేవారు. రైతాంగ సమస్యలను పరిగణలోకి తీసుకుని, ఈ రిజర్వాయర్ పనులకు పలాస ఎంఎల్ఏ గౌతు శిరీషా ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేయించారు. దీంతో మైనర్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ వై.శ్రీనివాస్‌తో పాటు ఇంజినీర్ల బృందం, అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మందస మండలంలోని దామోదర్‌సాగర్ ప్రాజెక్టును పరిశీలించారు. రూ.5కోట్ల నిధులకు పరిపాలన ఆమోదం పొంది వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించి టెండర్లు పిలిపించుటకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రాజెక్టుకు ఉన్న ఇతర సమస్యలను స్థానిక రైతులు చీఫ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను పరిష్కరించి పూర్తిస్థాయిలో పనులు జరగడానికి ప్రయత్నం చేస్తానని, ఈ ప్రాజెక్టును వినియోగంలోకి తెస్తే సుమారు 800 ఎకరాలకు సాగునీరు అందుతుందని చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. ఇదిలా ఉండగా దామోదర్ సాగర్ ప్రాజెక్ట్ కాలువలు మరమ్మతులకు గురికావడం, పెండింగ్ పనులు కారణంగా ఆయకట్టు రైతులకు సాగునీరు అందక ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కృషితో దామోదర్ సాగర్ ప్రాజెక్టుకు మంచి రోజులు వచ్చాయని పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మైనర్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ వై.శ్రీనివాస్(విజయవాడ), డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ నీల్ కిరణ్, డిప్యూటీ ఎస్ఈ జి.వి.రమణ(శ్రీకాకుళం), డిప్యూటీ ఈఈ వి.సత్యప్రసాద్(సోంపేట), హరిపురం ఏఈ ఎస్.వి. శ్రీనివాసరావు, పాతపట్నం ఇరిగేషన్ అనిల్, అధికారుల బృందం, శ్రీకాకుళం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరికట్ల విఠల్రావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొర్ల కన్నారావు, టీడీపీ మండల అధ్యక్షుడు బావన దుర్యోధన, పార్టీ నాయకులు రట్టి లింగరాజు, సాలిన మాధవరావు, రాజాన మహేశ్, దుంకురు తిరుపతిరావు, ముడిమించి నవీన్ కుమార్ యాదవ్, ఔగాన ఈశ్వరరావు, గొర్లె నారాయణ, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేసిన అచ్చెన్న



**సంతబొమ్మాళి, డిసెంబర్ 20(వార్త):** సీతానగరం గ్రామానికి చెందిన తామాడ జ్యోతీశ్ వర్మ (4) అనే బాలుడు గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుండడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు శనివారం అందజేశారు. గ్రామానికి చెందిన తెదేపా నాయకులు వాడరేవు కృష్ణారావు బాలుడు కిడ్నీ వ్యాధి సమస్యను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లారు.దీంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.1,72,875ను వైద్య ఖర్చులు కోసం మంజూరు చేయించారు. ఈ మొత్తాన్ని బాలుడు వైద్య కోసం వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు లింగుడూ కుమార్, బత్సల బ్రహ్మానందం, గోపాల్, పాపారావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ని నిషేధిద్దాం.. పర్యావరణాన్ని కాపాడదాం




**పలాస, డిసెంబరు 20 (వార్త):** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధిలో శనివారం స్థానిక మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్రలో భాగంగా జంట పట్టణాలలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆర్టిసి కాంప్లెక్స్ నుంచి కేటీ రోడ్ మీదుగా కాశిబుగ్గ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగావజ్జ బాబురావు మాట్లాడుతూ పర్యావరణ రంగంలో అవకాశాలు గూర్చి వివరించారు. ప్లాస్టిక్ భూమిలో 300 సంవత్సరాలు కలిసి పోతుంది, పశువులు, పక్షుల్లో కలిసి ఆరోగ్య సమస్యలు తెచ్చి పెడుతుందని అన్నారు. ప్లాస్టిక్ నిషేధం వ్యర్థాలు తగ్గించి, నీటి, మట్టి, గాలి కాలుష్యాన్ని నివారిస్తుందని చెప్పారు. సర్క్యులర్ ఎకానమీ పార్కులతో రీసైక్లింగ్ పెరుగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ పీరికట్ల విఠల్, మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, సీఐ రామకృష్ణ, సచివాలయ, మెప్మా సిబ్బందితోపాటు స్థానిక కూటమి నేతలు సప్ప నవీన్, కోరికన శంకర్ రావు, డొక్కరి శంకర్, కొవ్వూరు సురేష్ కుమార్, గురిటి సూర్యనారాయణ, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి నేతల తీరుతో అభివృద్ధికి ఆటంకం

### - జడ్పీ సమావేశంలో కంచిలి ఎంపీపీ ధ్వజం

**సోంపేట, డిసెంబర్ 20(వార్త):** కూటమి నేతల తీరుతో కంచిలి మండలంలో అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని ఎంపీపీ పైన దేవదాస్ రెడ్డి శనివారం జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో ధ్వజమెత్తారు. గ్రామపంచాయతీలు, మండల పరిషత్ లలో నిధులు వినియోగించి అభివృద్ధి చేపట్టేందుకు సర్పంచులకు, ఎంపీటీసీలకు అవకాశం లేకుండా అధికారుల ద్వారా ఇబ్బందులు కల్పిస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే గ్రామపంచాయతీలు, మండల పరిషత్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు అధికారులు బిల్లులు చెల్లించకుండా నిర్వహించకుండా ఆయా అధికారులపై కూటమి నేతలు తీవ్రమైన ఒత్తిడి చేస్తున్నారని ఈ పరిస్థితుల్లో అభివృద్ధి ముందుకు వెళ్లకుండా అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మండలంలో ధాన్యం పండించిన రైతుల పరిస్థితి సమస్య ఆత్మకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతుల ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయడం లేదని దీనివల్ల రైతులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. 80 కిలోల ధాన్యం బస్తా పై అదనంగా మిల్లర్లు ధాన్యం వసూలు చేస్తున్న అధికారులు చర్య తీసుకోవడం లేదని పేర్కొన్నారు. ఇటువంటి సమస్యల పరిష్కారానికి వెంటనే కృషి చేయాలని కోరారు.



## గ్రామీణ ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దాలి



**పలాస, డిసెంబరు 20(వార్త):** గ్రామీణ ప్రాంతాలు సుందరంగా తీర్చిదిద్దాలని శ్రీశయన సాధికారిక రాష్ట్ర కమిటీ మెంబర్ బూర్ల కృష్ణంరాజు అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దడం అంటే మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, పర్యావరణ రక్షణ, స్థానిక పాల్గొనటం ద్వారా జీవన నాణ్యతను మెరుగుపరచడమని చెప్పారు. సంక్రాంతి పండుగ, క్రిస్మస్ వేడుకల సందర్భంగా గ్రామీణ ప్రాంతాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో కూటం ప్రభుత్వం అధికారులు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల మనోభీష్టం మేరకు అధికారులు, కూటమి కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. మన పరిసరాలు బాగా శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తులసి, ఢిల్లీ, గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పార్కును అభివృద్ధి చేసేందుకు కృషి



**పలాస, డిసెంబరు 20(వార్త):** ముత్యాలమ్మ కోనేరులో ఉన్న పార్కును అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తానని మునిసిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు స్పష్టం చేశారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రోగ్రాంలో భాగంగా శనివారం మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసులు పలాస మండల తాసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తి కేటీ రోడ్ లో ఉన్న ముత్యాలమ్మ కోనేరు నెహ్రూ పార్క్ పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కులో మిగతా ప్రహరీ గోడ పూర్తిచేయాలని అధికారులను ఆదేశిస్తూ పార్కు సందర్శించే వారికి ఆహ్లాదకరంగా ఉండేందుకు మొక్కలను నాటాలని కోరారు. స్వచ్ఛందంగా పార్కుని అభివృద్ధి చేసుకొనుటకు ప్రజలు సహకరించాలని ప్రజలుకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జగన్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనాలి




**పలాస, డిసెంబరు 20(వార్త):** వైయస్సార్సీపి అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించాలని వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధన రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 21వ తేదీ ఆదివారం 10 గంటలకు పలాసలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నేతృత్వంలో వైయస్ జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించబడతాయని ఆయన పేర్కొన్నారు. పలాస నియోజకవర్గ పరిధిలో వజ్రపు కొత్తూరు, మందస, పలాస- కాశీబుగ్గ మున్సిపా లిటీలలో కూడా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు, ప్రగతి భవన్ ప్రాంగణంలో రక్తదాన శిబిరం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని బమ్మిడి దుర్యోధనరావు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ లు, జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు తోపాటు వైయస్ఆర్సీపీ నేతలు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు అందరూ పాల్గొనాలని దుర్యోధనరావు కోరారు.

## గ్రిగ్స్ విజేతలకు అభినందనలు

**జి.సిగడాం, డిసెంబరు 20(వార్త):** అంతర నియోజకవర్గస్థాయి గ్రిగ్స్ పోటీల్లో విజేతలుగా నిలిచిన జి.సిగడాం మండలం పెంట గ్రామ పాఠశాల విద్యార్థులను శనివారం ప్రదానోపాధ్యాయులు భానుమూర్తి,రవికుమార్ అభినందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూనియర్ విద్యార్థులు చింత తేజ,మక్క ధనుష్ నాయుడు,మీసాల సందీప్ నాయుడు,లావేటి గౌతమ్ నాయుడు... బ్యాట్మెంటన్‌లో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. వీరికి సర్పంచ్ పున్నాన సోనియా, ఎంపీటీసీ మక్క శ్రీలత గ్రామ నీటి సంఘ అధ్యక్షురాలు మీసాల విజయమ్మ లతో పాటు గ్రామ ప్రజాప్రతినిధులు,పెద్దలు యువత అభినందనలు తెలిపారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# జనసేన విజయం.. అండర్ పాస్ నిర్మాణం

**ఇచ్ఛాపురం, డిసెంబరు 20(వార్త):** నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జీ దాసరి రాజు పిలుపుతో నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలు విరమహిళలు సమక్షంలో ఇచ్ఛాపురం పరిధిలోగల కొలిగాం వెళ్లే త్రోవలో గల రైల్వే గేట్ వల్ల 127 ట్రైన్లు అప్ అండ్ డౌన్ కారణంగా ప్రతి 20 నిమిషాలకు ఒకసారి ట్రైన్ రాకపోకల కారణంగా చుట్టుపక్కల గల ప్రయాణికులు సుమారు 40000 మంది ఆంధ్ర ఒరిస్సా ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడడాన్నే గుర్తించిన ఇచ్ఛాపురం జనసేన పార్టీ దానిపై ఎన్నో పోరాటాలు చేసి నిరాహార దీక్షలు చేసి రైల్వే జిఎం కలిసి బందుకే పిలుపునిస్తే సీఆర్పీఎఫ్ ఆర్పిఎఫ్ లోకల్ పోలీసులు కలసి జనసైనికులని అరెస్టులు చేయడం జరిగింది. కానీ ఎక్కడ వెనుకడుగు వేయని జనసేన పార్టీని చూసి స్థానికంగా ఉన్న కాలేజీలు స్కూల్లో విద్యార్థులందరూ నిరసన తెలియజేస్తూ అండర్ పాస్ కోరడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో ఇక్కడ ప్రజలందరూ కల నెరవేర్చినందుకు స్థానిక శాసనసభ్యులు అశోక్ బాబు కి ఎంపీ రామ్మోహన్ నాయుడు కి ధన్యవాదాలు జనసేన పార్టీ, నాయకులు తరుపున ప్రజలు స్కూల్ విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ముస్తాబుతో విద్యార్థుల పరిశుభ్రత

### -స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రతో సమాజ శుభ్రతకు శ్రీకారం:

### -ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

**పోలాకి, డిసెంబరు 20(వార్త):** విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, క్రమశిక్షణతో పాటు సమాజంలో స్వచ్ఛతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రభావవంతంగా అమలవుతున్నా యని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. పోలాకి మండలం మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో శనివారం నిర్వహించిన 'ముస్తాబు', 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యా ర్థుల్లో పరిశుభ్రత, క్రమశిక్షణ, మంచి వ్యక్తిత్వ లక్షణాలు అలవర్చే ఉద్దేశంతో ప్రభుత్వం 'ముస్తాబు' అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రతి పాఠ శాలలో 'ముస్తాబు కార్నర్' ఏర్పాటు చేసి, సబ్బు, దువ్వెన, గోళ్ల కట్టర్, పౌడర్ డబ్బా, తువ్వాలు, బకెట్, మగ్గు వంటి అవసరమైన సామగ్రిని అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలతో పాటు గురుకులాలు, వసతి గృహాలు, జూనియర్ కళా శాలల లోనూ ఈ కార్యక్రమాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని స్పష్టం చేశారు.



మబగాం పాఠశాలలో ఈ కార్యక్రమం ప్రారంభ మవడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. అనంతరం జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మాట్లాడు తూ, పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే తెలిపారు. శుభ్రతపై ప్రజల్లో మార్పు రావాలని, పారిశుద్ధ్యం, స్వేచ్ఛత, అవినీతి నిర్మూలనలో అధికారులు, ప్రజలు సమిష్టిగా భాగస్వా మ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ప్లాస్టిక్‌రహిత స్వర్ణాంధ్రప్రదేశ్ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతి ఇంటికీ వచ్చే చెత్త సేక రణ వాహనాలకు చెత్తను వేరు చేసి ఇవ్వాలని సూచించా రు. కార్యక్రమాల్లో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్ప లనాయుడు, పోలాకి పిఎసిఎస్ ఛైర్మన్ భైరి భాస్కరరావు, కాయ రవి, ఎంపీడీవో, సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## వైఎస్ జగన్ పైలాన్‌కి మరమ్మతులు



**ఇచ్ఛాపురం, డిసెంబరు 20(వార్త):** ఇచ్ఛాపురం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర ముగింపుకు గుర్తుగా పైలాన్ ను నిర్మించి నిర్వాహన లేక పిచ్చి మొక్కలతో నిండిపోయింది. పట్టించుకునేవారు లేక గ్రానైట్ పలకలు ఊడి పోయి శిదిలామైపోతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వై ఎస్ ఆర్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా అటుగా వెళ్లిన ఇచ్ఛాపురం నియోజకవర్గం వైసీపీ యువజన అధ్యక్షులు నర్తు ప్రేమ్ కుమార్ యాదవ్ జేసీబీ పిలిపించి దగ్గరుండి తాత్కాలికంగా అక్కడ పిచ్చిమొక్కలు తొలగించి క్లియర్ చేపించడం జరిగింది .పైలాన్ మరంమత్తులకు సుమారు లక్ష రూపాయలు వరకు అవసరం ఉందని అంచనా వేసి తెలిపారు.

## పల్స్ పోలియోకు పూర్తి సన్నద్ధత

**జలుమూరు, డిసెంబరు 20(వార్త):** పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఆశా, ఏఎన్ఎం, ఆరోగ్య కార్యకర్తలతో పాటు వైద్య సిబ్బంది అందరూ తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ సుజాత ఆదేశించారు. శనివారం జలుమూరు పీహెచ్‌సీలో నిర్వహించిన సమావేశంలో ఆమె ఈ విషయాన్ని స్పష్టం చేశారు. 2025 డిసెంబర్ 21 (ఆదివారం) న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి ముందుగానే అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో పోలియో చుక్కల బూత్‌లు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ప్రయాణంలో ఉన్న పిల్లలకు ఎలాంటి లోటు లేకుండా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ప్రత్యేక పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. అలాగే ఇటుక బట్టీలు, కట్టడాలు, వ్యవసాయ కూలీలు, సంతలు, మురికివాడలు, రాళ్లు కొట్టే ప్రాంతాల్లోని పిల్లలకు మొబైల్ టీమ్‌ల ద్వారా పోలియో చుక్కలు వేయనున్నట్లు వివరించారు. డిసెంబర్ 21న పోలియో చుక్కలు వేయించుకోలేని పిల్లల కోసం డిసెంబర్ 22 మరియు 23 తేదీల్లో హౌస్ టు హౌస్ విధానంలో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 2723 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయాలనే లక్ష్యంతో 18 బూత్‌లు, 39 బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. పోలియో నిర్మూలనకు సమిష్టి కృషి అవసరమని, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం ద్వారా పోలియో రహిత సమాజ లక్ష్యాన్ని సాధించవచ్చని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.



## గురుకులాన్ని పరిశీలించిన న్యాయ సేవా సంఘం

**సోంపేట, డిసెంబరు 20(వార్త):** కంచిలిలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురు కుల పాఠశాలను సోంపేట మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు, జిల్లా ఆరవ అదనపు కోర్టు న్యాయమూర్తి కోడూరి కిషోర్ బాబు, జిల్లా న్యాయ సేవ అధికార సంఘం కార్యదర్శి కె హరిబాబు శనివారం పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులతో కొన్ని విషయాలను గూర్చి మాట్లాడారు. పాఠశాలలో భోజన సదుపాయాలు, హాస్టల్లో గల సౌకర్యాలు, విద్యా సంబంధించిన విషయాలను గూర్చి స్వయంగా విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల ప్రిన్సిపాల్తోను మాట్లాడి విద్యార్థుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అన్ని సక్రమంగా అందేలా చూడాలని, భోజనం విషయంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కంచిలి ఎస్సై పారినాయుడు తదితరులు ఉన్నారు



# మెగా మెడికల్ క్యాంప్ విజయవంతం




**ఇచ్ఛాపురం, డిసెంబరు 20(వార్త):** సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా జె సి ఐ ఇచ్ఛాపురం ఆధ్వర్యంలో "మెగా మెడికల్ క్యాంప్-ఎముకలు, సంయుక్తాల ఆరోగ్యం" అనే కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరం లీ ఫార్మా లిమిటెడ్ మరియు వికేఎస్ మెడికల్ సహకారంతో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రముఖ వైద్య నిపుణులు డా. వెచా సంతోష్ పాల్గొని ప్రజలకు అవసరమైన వైద్య సలహాలు అందించారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ముందుండి నడిపించిన ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డా. సంతోష్ సాహు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శిబిరానికి 156 మందికి పైగా ప్రజలు హాజరై ఉచిత వైద్య సేవలను పొందారు. ఈ సందర్భంగా క్రింది ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించబడ్డాయి.ఎముకల సాంద్రత పరీక్ష,హిమోగ్లోబిన్ పరీక్ష, రక్తంలో చక్కెర పరీక్ష, బాడీ కంపోజిషన్ పరీక్ష ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు ఇచ్ఛాపురం అధ్యక్షులు కాళ్ళ జైదేవ్ మరియు ఎలెక్ట్ అధ్యక్షులు బోయిన శ్రవణ్ ఇచ్ఛాపురం సభ్యులు, అలాగే లీ ఫార్మా కంపెనీ ప్రతినిధులకు, వీజే గ్రాండ్ ఫంక్షన్ హాల్ సిబ్బందికి అభినందనలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మెడికల్ క్యాంప్ ప్రజలలో ఎముకలు మరియు సంయుక్తాల ఆరోగ్యంపై అవగాహన పెంచడంలో ఎంతో ఉపయోగపడిందని నిర్వాహకులు తెలిపారు.

# స్వచ్ఛాంధ్రపై అవగాహన ర్యాలీ




**నరసన్నపేట, డిసెంబరు 20(వార్త):** పారిశుద్ధ్యంపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో వెంకటేశ్వర ప్రసాద్ అన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా తామరపల్లి పంచాయతీలో శనివారం అధికారులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు గ్రామ పరిసరాల శుభ్రతపై తగిన జాగ్రత్తలు తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం ప్రతి ఒక్కరికి సాధ్యమవుతుందని తెలిపారు. స్వచ్ఛత అలవాట్లు ప్రజల దైనందిన జీవితంలో భాగమవ్వాలని, అందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని సూచించారు. ర్యాలీలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది పరిశుభ్రతకు సంబంధించిన నినాదాలు చేస్తూ ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. గ్రామస్థాయిలో పారిశుధ్యంపై మరింత దృష్టి సారించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

**సారవకోట, డిసెంబరు 20(వార్త):** పరిశుభ్రత పట్ల ప్రాథమిక స్థాయిలోనే యువతకు అవగాహన కల్పిస్తే సంపూర్ణ ఆరోగ్యం ప్రతి ఒక్కరికి అందుతుందని ఎంపీడీవో మురళీమోహన్ కుమార్, ఎంఈఓ మద్దు వెంకటరమణ అన్నారు.



శనివారం సారవకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశుభ్రతకు పాఠశాలే పునాది అని, విద్యార్థుల నుంచే సమాజంలో మార్పు రావాలని పేర్కొన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పాఠశాల, పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదేనని సూచించారు. స్వచ్ఛత అలవాట్లు చిన్ననాటినుంచే అలవర్చుకుంటే ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని వివరించారు. కార్యక్రమం అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పరిశుభ్రత పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పరిశుభ్రతకు సంబంధించిన నినాదాలు చేస్తూ, స్వచ్ఛత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో మంచి స్పందనను రేకెత్తించింది.

## లోకేష్ కు దృష్టికి పలాస సమస్యలు



**పలాస, డిసెంబరు 20(వార్త):** పలాస నియోజకవర్గ శాసనసభ్యురాల గౌతు శిరీష, పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి నియోజకవర్గంలోని పలు సమస్యలపై రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గౌతు శిరీష మాట్లాడుతూ పలాస నియోజకవర్గంలోని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, ఆరోగ్యం, విద్యా రంగాల్లో ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. మంత్రి నారా లోకేష్ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

## తల్లిదండ్రులే మన ప్రథమ దైవం..!



**పలాస, డిసెంబరు 20(వార్త):** పలాస మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కుత్తుం లక్ష్మణ్ తండ్రి ద్వితీయ వర్ధంతి సందర్భంగా కుత్తుం నరసింహామూర్తి స్మారక ఉత్తరాంధ్ర 5కే రన్ ప్రారంభించి విజేతలకు బహుమతులు శనివారం ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమాజంలో తల్లిదండ్రులను ఎవరైతే గౌరవించుకుంటారో వాళ్ళు కూడా సమాజంలో కీర్తి పొందుతారని అన్నారు. తన తండ్రిపేరిట సమాజం బాగుకోసం యువతలో మార్పు కోసం పాటు పడుతున్న కుత్తుం లక్ష్మణ్ సోదరులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**సంతబొమ్మాళి, డిసెంబర్ 20(వార్త):** ఉమిలాడ గ్రామానికి చెందిన కొయిరి అర్జున్ అనారోగ్యంతో బాధపడడంతో 41500 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఉమిలాడ సీమేన్స్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్, గ్రామస్తులు శనివారం అందజేశారు. ఉమిలాడ సీమేన్స్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా స్థానిక ఎంపీపీ స్కూల్ విద్యార్థులకు బుక్స్, పెన్ సెట్స్, స్కెచ్ పెన్స్, డ్రాయింగ్ బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సీమేన్స్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ




**సారవకోట, డిసెంబరు 20(వార్త):** నిండు, ఆరోగ్యకరమైన జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో అవసరమని బొంతు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సుస్మిత తెలిపారు. ఆదివారం జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే లక్ష్యంతో శనివారం బొంతులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సమీపంలోని పోలియో కేంద్రాలకు తీసుకెళ్లి చుక్కలు వేయించడం ద్వారా పోలియో నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో పాల్గొన్న ఆరోగ్య సిబ్బంది పోలియో నివారణ ప్రాముఖ్యతపై నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా చూసినప్పుడే పోలియో రహిత సమాజం సాధ్యమవుతుందని వైద్యురాలు తెలిపారు.

## ఇష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు

**జలుమూరు, డిసెంబరు 20(వార్త):** ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సహజంగానే సాధ్యమవుతాయని ఎంఈఓ-2 ప్రసాదరావు అన్నారు. శనివారం జలుమూరు మండలం అల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న 100 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన విద్యార్థులకు పలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చదువును ఒత్తిడిగా కాకుండా ఆసక్తితో చదివితే విషయాలు సులభంగా గుర్తుండిపోతాయని తెలిపారు. అలా నేర్చుకున్న పాఠాలు పరీక్షల సమయంలో సులువుగా వ్రాయడానికి తోడ్పడతాయని వివరించారు. రోజువారీ చదువు అలవాటు, పునశ్చరణకు ప్రాధాన్యం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు అందరూ సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఉపాధి హామీ పథకం పేరును యధావిధిగా కొనసాగించాలి

**పలాస, డిసెంబరు 20(వార్త):** వామపక్ష పార్టీలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, పలు ప్రజా సంఘాల సుదీర్ఘ పోరాటాలతో సాధించుకున్న చట్టం " మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం".ఉపాధి లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న గ్రామీణ కార్మికులు, పట్టణ కార్మికులకు ఉపయోగపడేలా ఈ పథకాన్ని చట్టంగా చేయటం జరిగిందని, ఈచట్టం( పథకం) వలన గ్రామీణకార్మికుల జీవనవిధానంలో గణనీయమైన మార్పులు వచ్చాయని, దీని వలన వలసలు లేకుండా తగ్గాయని, అమలులో లోపాలు, అవినీతి ఉన్నా వీటి పరిష్కారం కోసం, మెరుగైన విధానాలు కోసం పోరాటాలు జరుగుతున్న ఈ సమయంలో దీని పేరు మార్పులోని అంతర్యం ఏమిటి? స్వాతంత్ర సమరయోదులు గాంధీ పేరును తొలగించటం చాలా దుర్మార్గమైన చర్యగా శనివారం కామ్రేడ్ మద్దిల రామారావు అభివర్ణించారు. నేడు వారి కూలి రూ.600 కు పెంచి, పనిదినాల ను 200కు పెంచాలని పలు సంఘాలు ఉద్యమిస్తున్నాయి. కంటి తుడుపుగా 125రోజుల పనిదినాలు చేసి తెలివిగా గాంధీ పేరును తొలగించి కేంద్ర భారాన్ని తగ్గించుకొని, రాష్ట్రాలు 40% భరించే ఎత్తుగడ వేయటం ఈ పథకాన్ని నిర్వీర్యం చేయటానికి కేంద్రం అడుగులు వేస్తున్న దని కామ్రేడ్ జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు తీవ్రంగా దుయ్యబట్టారు. దేశంలోని అన్ని రాజకీయపార్టీలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు కేంద్ర ప్రభుత్వ చర్యలను ఖండించి, ఉపసంహరణ చేసేవరకు ఐక్య ఉద్యమాలు చేయాలని, కామ్రేడ్స్ పట్టణ, జిల్లా నాయకులు పి.నాగేశ్వరరావు, కె.లోకనాథం, యమ్ వెంకటరావు ఆధ్వర్యంలో 22వ తారీఖున కాశీబుగ్గ పట్టణంలో గాంధీ విగ్రహం వద్ద జరుగు నిరసన కార్యక్రమం జయప్రదంచేయాలని పిలుపు నిచ్చారు.



# యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యం

### ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు

**పలాస, డిసెంబరు 20(వార్త):** రాష్ట్రంలో యువతకు భారీ స్థాయిలో ఉద్యోగాలు కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు అన్నారు. పలాస నియోజకవర్గం పలాస సాయి శిరీష కళాశాల ప్రయాణంలో "స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్" ద్వారా మూడవ మెగా జాబ్ మేళాల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని చెప్పారు. గతంలో జరిగిన రెండు మేళాలు ఈ నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు దాదాపు 500 ఉద్యోగాలు కల్పించగా శనివారం ప్రముఖ 15 కంపెనీలు యాజమాన్యం అభ్యర్థులను ఇంటర్వ్యూ నిర్వహించారు. 600 ఉద్యోగాలకు గాను 617 మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా అందులో 172 మంది అభ్యర్థులు మాత్రమే ఎంపిక అవడం జరిగింది. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సంకల్పం ఏదైతే ఉందో ప్రతి చేతికి పని ప్రతి చేనుకు నీరు తన సంకల్ప బలం ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు నిరంతరం ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, చేస్తున్నటువంటి ప్రయత్నం ఇప్పుడిప్పుడే సత్ఫలితాలు ఇస్తూ ఉంది ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజిలో ఇప్పటివరకు శ్రీకాకుళం వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకుని, నిరుద్యోగులకు ఇకమీదట ఆ శ్రమ లేకుండా ఆన్లైన్లోనే రిజిస్ట్రేషన్ చేసుకుని వెసులుబాటు కూడా ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. ఈ అవకాశాలను స్థానిక నిరుద్యోగ యువతీ యువకులు ఉపయోగించుకొని, సద్వినియోగం చేసుకోవాలని, ఈ సందర్భంగా పాల్గొన్న వారు చెప్పడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, ఏఎంసీ చైర్మన్ మల్ల శ్రీనివాసరావు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ పీరికట్ల విఠల్, ఎంప్లాయిమెంట్ జిల్లా అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ కంపెనీల మానవు వనరుల విభాగానికి చెందిన అధికారులు, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడీ కేంద్రాలకు ప్రీస్కూల్ కిట్ల పంపిణీ




**నరసన్నపేట, డిసెంబరు 20(వార్త):** అంగన్వాడీ కేంద్రాలలో చదువుకుంటున్న చిన్నారులకు ప్రభుత్వం ఉచితంగా ప్రీ-స్కూల్ కిట్లు అందజేస్తోందని సహాయ ఐసిడిఎస్ పీవో అనురాధ తెలిపారు. శనివారం నరసన్నపేటలోని స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఈ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చిన్నారుల్లో ప్రాథమిక విద్యపై ఆసక్తి పెంపొందించడంతో పాటు నేర్చుకునే నైపుణ్యాలను మెరుగుపరచడమే ఈ ప్రీ-స్కూల్ కిట్ల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. నరసన్నపేట ప్రాజెక్టు పరిధిలోని పోలాకి, నరసన్నపేట మండలాల్లో ఉన్న మొత్తం 239 అంగన్వాడీ కేంద్రాలకు ఈ కిట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రీ-స్కూల్ కిట్ల ద్వారా చిన్నారుల బోధన మరింత సులభంగా, ఆసక్తికరంగా మారుతుందని వారు అభిప్రాయపడ్డారు.

## పల్స్‌పోలియో విజయానికి అవగాహన ర్యాలీ





**జలుమూరు, డిసెంబరు 20(వార్త):** అచ్యుతాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈ నెల 21న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి ప్రసన్నలక్ష్మి పిలుపునిచ్చారు. శనివారం ఈ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో స్థానికంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో నిర్మూలనకు ప్రతి తల్లిదండ్రుల సహకారం అవసరమని, ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిదేనని పేర్కొన్నారు. ర్యాలీలో ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొని పల్స్ పోలియో ప్రాముఖ్యతపై నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన పెంచారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పూర్తి స్థాయిలో స్పందన రావాలని వైద్యాధికారి ఆకాంక్షించారు.

## పేదలకు గృహాల మంజూరు వేగవంతం చేయాలి



**పోలాకి, డిసెంబరు 20(వార్త):** అర్హత కలిగిన ప్రతి నిరుపేదకు గృహాలు అందేలా అధికారులు కృషి చేయాలని జడ్పీటీసీ ధర్మాన కృష్ణ చైతన్య సూచించారు. శనివారం పోలాకి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గృహ నిర్మాణ పథకాలు ప్రభుత్వాల మార్పుతో సంబంధం లేకుండా అర్హులైన వారికి తప్పకుండా అందాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా హౌసింగ్ శాఖ అధికారులతో మాట్లాడిన జడ్పీటీసీ, గత ప్రభుత్వ కాలంలో నిర్మించుకున్న గృహాలకు అవసరమైన మేరకు బిల్లులు మంజూరు చేయాలని కోరారు. పేదల ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గృహాలు పేదల జీవితాల్లో భద్రత, గౌరవాన్ని కల్పిస్తాయని ఆయన అన్నారు. సర్వసభ్య సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, సభ్యులు పాల్గొన్నారు. పేదలకు సంబంధించిన పథకాల అమలులో పారదర్శకత, వేగం అవసరమని సమావేశంలో పలువురు సభ్యులు అభిప్రాయపడ్డారు.

## బోరుభద్ర వైద్యాధికారిగా చిరంజీవినాయుడు



**సంతబొమ్మాళి, డిసెంబరు 21(వార్త):** బోరుభద్ర ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా డాక్టర్ టి.చిరంజీవినాయుడు శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన వైద్యాధికారి డాక్టర్ అవని పదోన్నతి పై జిల్లా ఆరోగ్యశ్రీ డైరెక్టర్గా నియామకం అయ్యారు. దీంతో ఇక్కడ ఖాళీ అయింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. అనిత ఆదేశాలు మేరకు జాయిన్ అయినట్లు వైద్యాధికారి తెలిపారు. ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తామన్నారు.

## నాణ్యతా ప్రమాణాలు పాటించండి

### -పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు

**పలాస, డిసెంబరు 20(వార్త):** పలాస మున్సిపాలిటీలో నాణ్యతా ప్రమాణాలు పాటించండని పలాస మున్సిపల్ చైర్మన్ బాల గిరిబాబు విజ్ఞప్తి చేశారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ లో పట్టణాన్ని సుందరీకరణలో శనివారం భాగంగా కేటీ రోడ్లో సెంటర్ డివైడర్ కు పెయింటింగ్స్ ఎలక్ట్రికల్ పోల్స్ కు పెయింటింగ్ విద్యుత్ అలంకరణ చేయుటకు పది లక్షల రూపాయలు నిధులు కేటాయించి అత్యవసరంగా పనులు చేయుట కుపలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ ఆదేశించారు. పనులు జరుగుచున్నవి పనులను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటించి వేగముగా పూర్తి చేయమని మున్సిపల్ చైర్మన్ గిరిబాబు కమిషనర్ ఈ శ్రీనివాసులు మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది నీ కాంట్రాక్టర్లు ఆదేశించారు.



## దొంగలు దొరికారోచ్..!



**పలాస, డిసెంబరు 20(వార్త):** రామకృష్ణపురంలోని శ్రీ సత్య సాయి విద్యా విహార్ పాఠశాలలో దొంగలు చొరబడి రామకృష్ణాపురం గ్రామం దగ్గర ఉన్న సత్య సాయి స్కూల్ ఆవరణలో సుమారు 1,40,000 రూపాయల విలువ గల ఐరన్ పోల్స్ ఎవరో దొంగిలించుకు పోయారని ఇచ్చిన రిపోర్ట్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు దొంగలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం మాకన్నపల్లి గ్రామం శివారులో నలుగురు ముద్దాయిలను కాశీబుగ్గ సీఐ ఎన్ని రామకృష్ణ అరెస్ట్ చేసి దొంగిలించిన సొత్తును రికవరీ చేశారు. దొంగతనంకు ఉపయోగించిన వాహనాన్ని కూడా సీజ్ చేసారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి, పాతపట్నం సబ్ జైలుకి తరలించారు.

## జగన్ బర్త్ డే సందర్భంగా అన్నదానం



**ఇచ్ఛాపురం, డిసెంబరు 21(వార్త):** ఈదుపురం గ్రామానికి చెందిన హంగీర్ బెహరా తన స్నేహితులతో కలిపి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఒడిశా ఆంధ్ర సరిహద్దుల్లో ఉన్న గోలాంత్ర గ్రామంలో 50 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కలకాలం ఆయురారోగ్యాలతో ఉండే వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి రాష్ట్ర ప్రజలకు మంచి భవిష్యత్తుని ఇవ్వాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెహరా యూత్, పెద్దలు పాల్గొన్నారు.

## మహతి ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

**ఇచ్ఛాపురం, డిసెంబరు 21(వార్త):** టి.బరంపురం ప్రాథమిక పాఠశాలలో సోమవారం గణిత దినోత్సవ సందర్భంగా మహతి సాంస్కృతిక కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో మండల స్థాయి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి తిప్పన ధనుంజయ రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఈ క్విజ్ పోటీలు ప్రాథమిక పాఠశాల టి బరంపరంప్రధానఉపాధ్యాయురాలు కోళ్ల ధనలక్ష్మి ఉపాధ్యాయురాలు శ్రావణి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి 2001 రూపాయలు, జ్ఞాపిక, మెడల్, సర్టిఫికెట్స్ ద్వితీయ బహుమతి 1501 రూపాయలు, జ్ఞాపిక, సర్టిఫికెట్, మెడల్. తృతీయ బహుమతి 1001 రూపాయలు, జ్ఞాపిక, సర్టిఫికెట్, మెడల్ ఇవ్వబడును. అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక పార్టిసిపెంట్ సర్టిఫికెట్ మెడల్ ఇవ్వబడుతుందని, ప్రస్తుతం మండలంలో ఉన్న 23 పాఠశాలల నుండి విద్యార్థులు విద్యార్థులు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.

## తడి చెత్త పొడి చెత్త పై అవగాహన

**ఇచ్ఛాపురం, డిసెంబరు 20(వార్త):** ఇచ్ఛాపురం పురపాలక సంఘం పరిధిలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కమిషనర్ రమేష్ ఆధ్వర్యంలో, తడి చెత్త పొడి చెత్త విభజనపై పరిశుద్ధ కార్మికులకు అవగాహన కల్పించారు. అనంతరం పారిశుద్ధ కార్మికులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. మరియు రత్తకన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లి"ముస్తాబు" కార్యక్రమం మరియు స్వచ్ఛ ఆంధ్ర %-% స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసర పరిశుభ్రతపై మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరిగినది. విద్యార్థులు ప్రతి ఒక్కరు కూడా ప్రతిరోజు తినే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి, శుభ్రమైన దుస్తులు ధరించాలని వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని అదే ముస్తాబు కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రేమకుమార్, సచివాలయ పర్యావరణ సెక్రటరీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మత్తును వదిలి అభ్యుదయాన్ని ఎంచుకోండి

### -ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి




**జలుమూరు, డిసెంబరు 20(వార్త):** మత్తు వ్యసనాలను వదిలి అభ్యుదయ పథంలో అడుగులు వేయాలని విద్యార్థులు, యువతలను ప్రేరేపించే అభ్యుదయ సైకిల్ యాత్ర శనివారం జలుమూరు మండలంలో చల్లవానిపేట వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన సైకిల్ యాత్ర బృంద సభ్యులను సాదరంగా స్వాగతించారు. పోలీస్ సిబ్బంది, స్థానిక విద్యార్థులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు అందిస్తూ, సాంస్కృతిక కార్యక్రమాలతో హృదయపూర్వకంగా స్వాగతం పలికారు. అతిథులుగా సైకిల్ తొక్కిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ, యువత దేశ భవిష్యత్తు అని, వారి శక్తి సామర్థ్యాలను డ్రగ్స్ వంటి వ్యసనాలకు బలికాకుండా కాపాడుకోవాలి అని పేర్కొన్నారు. సరదాగా మొదలైన డ్రగ్స్ అలవాట్లు వ్యక్తుల జీవితాలను, కుటుంబాలను నాశనం చేయగలవని హెచ్చరించారు. మత్తు వ్యసనాలను అరికట్టడంలో విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, సమాజం సమన్వయంతో వ్యవహరించాలని ఆయన కోరారు. చల్లవానిపేట జంక్షన్లో ప్రైవేట్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సభలో యువతను మత్తు వ్యసనాల నుండి దూరంగా ఉంచి అభ్యుదయ మార్గంలో నడవాలని సభ్యులను పిలిపించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమా వీక్షించిన ఎమ్మెల్సీ దంపతులు



**సోంపేట, డిసెంబర్ 20(వార్త):** ఎమ్మెల్సీ నర్తు రామారావు దంపతులు శనివారం సోంపేట శివా థియేటర్లో ప్రముఖ దర్శకుడు ఆర్ నారాయణ మూర్తి నిర్మించిన యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమాను దర్శకుడుతో కలిసి వీక్షించారు. సినిమా వీక్షించిన అనంతరం రామారావు విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను అవినీతిని ఎత్తిచూపుతూ అవినీతిపరుల భరతం పడుతున్న నారాయణమూర్తి అదే కోవలో దేశంలో తరచు లీకవుతున్న పరీక్ష పేపర్ల ఉదాంతాన్ని తద్వారా విద్యార్థులకు జరుగుతున్న తీవ్ర అన్యాయాన్ని అధికారుల అవినీతిని ఈ సినిమా ద్వారా ఎండగట్టడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఏళ్ల తరబడి రేయింబవళ్లు ఎంతో కష్టపడి పోటీ పరీక్షల కోసం కష్టపడుతున్న విద్యార్థులకును పేపర్ల లీకేజీ ద్వారా తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిభావంతులైన విద్యార్థులు ఇటువంటి అక్రమాల ద్వారా ఉన్నతమైన అవకాశాలు కోల్పోతున్నారని సరైన ప్రతిభ లేని విద్యార్థులు పేపర్లు కొనుక్కొని ఉన్నతమైన ఉద్యోగాల్లో చేరుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలా జరిగితే భవిష్యత్తులో సమాజం తీవ్రమైన నష్టాలను చవిచూడకు తప్పదని హెచ్చరించారు. ఇటువంటి సినిమాను ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరారు.

## మత్తు పదార్థాల రహిత సమాజం నిర్మిద్దాం



**సారవకోట, డిసెంబరు 20(వార్త):** సారవకోట మండలంలో శనివారం ఘనంగా నిర్వహించిన అభ్యుదయ సైకిల్ యాత్రలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన పాల్గొన్నారు. యాత్ర ప్రారంభంలో ఎమ్మెల్యే యువతకు మత్తు పదార్థాల అవగాహన మరియు దానిని దూరంగా ఉంచుకునే హితవచనం ఇచ్చారు. "డ్రగ్స్ లేని సమాజమే మన లక్ష్యం. యువత ఈ బాధ్యతను జాగ్రత్తగా చేపట్టాలి" అని ఆయన ఉద్ఘాటించారు. ఈ సైకిల్ యాత్రలో 25 మంది భాగస్వాములు వందల కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తూ, సమాజ చైతన్యాన్ని పెంపొందించారు. పోలీసుల కృషి, కార్యకర్తల సహకారం ప్రత్యేకంగా గుర్తింపు పొందింది. యాత్ర సారవకోట వద్ద ర్యాలీగా ముగిసింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అభిమానులు మరియు స్థానిక ప్రజల పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమానికి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమం యువతలో సామాజిక బాధ్యతపై అవగాహన పెంపొందించడంతో పాటు మత్తు పదార్థాల వ్యతిరేకతకు ప్రతీకాత్మకంగా నిలిచింది.

## అన్వేష్ ఆధ్వర్యంలో జగన్ ముందస్తు జన్మదిన వేడుకలు



**ఇచ్ఛాపురం, డిసెంబరు 21(వార్త):** మనోద ఆశ్రయం, ఇచ్ఛాపురంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా, వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి యువ నాయకులు డా. ప్రత్తి అన్వేష్ ఆధ్వర్యంలో ఘనముగా జరిగించారు పళ్ళు ఫలహారాలు, కేక్ లు, వస్త్రాలు, ప్రత్యేక బహుమతులు సుమారు పిల్లలతో సహితము నాలుగు వందల మందికి అందించారు. అనేక మంది మత పెద్దలు, నాయకులు పాల్గొనిరి ప్రార్థనలు చేపట్టారు. ఫలహారాలు, దుప్పట్లు, తువ్వాలు, కేక్ లు పంచి పెట్టరు. వీటి ఆర్థిక సహాయం బిషప్ కొత్తపల్లి అబ్రహం, హెబ్రోన్ మిషన్ స్కూల్ , (ఇచ్ఛాపురం), ప్రత్తి విజయకుమార్ ఆర్థిక సహాయం అందించి అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేశారు, పాస్టర శంకర్, పాస్టర్, ఏలీయా, పాస్టర్ భీమ్ బెహరా, అనేకమంది దైవ సేవకులు పాల్గొని ప్రార్థనలు చేశారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546